పత్రికా ప్రకటన - 2

# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

తేదిః 31.07.2014

ఛత్తీస్ గఢ్ నుంచి 1000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు సంబంధించి ఎంఓయు చేసుకోవాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తెలంగాణ ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు.

సచివాలయంలో గురువారం విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.కె.జోషి, ట్రాన్స్‌కో ఎండి సయ్యద్ రిజ్వీ, జాయింట్ ఎండి కార్తికేయ మిశ్రా తదితరులు పాల్గొన్నారు. ఈఆర్సి సూచించిన ధరల విధానాన్ని అనుసరించాలని, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు ఖచ్చితంగా ప్రభుత్వాలతోనే చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం తెలంగాణలో విద్యుత్ సరఫరా పరిస్థితులను కూడా తెలుసుకున్నారు. భారీ వరదల వల్ల జూరాలలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రం లోకి నీరు వచ్చిన సంఘటనపై కూడా సమీక్ష నిర్వహించారు. సిఎం ఆదేశాల మేరకు తెలంగాణ జెన్‌కో సిఎండి ప్రభాకర్ రావు జూరాలకు వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. తెలంగాణలోని పట్టణ ప్రాంతాలలో సోలార్ రూఫ్ టాప్ నెట్ మీటరింగ్‌ను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

------------------------------------------------------------------

**సిపిఆర్ఓ టు సిఎం.**